# పుల్లెలవారి వ్యాసమంజరి



ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు

2015

# పుల్లెలవారి వ్యాసమంజరి

*"పద్మశ్రీ" విభూషిత*

*'మహామహోపాధ్యాయ'*

**ఆచార్య డా. పుల్లెల శ్రీరామచంద్రుడు**

ప్రచురణ :

**సంస్కృతభాషా ప్రచార సమితి,**

హైదరాబాద్ – 500 001.

పుల్లెలవారి వ్యాసమంజరి

ప్రథమ ముద్రణము : జూలై, 2015

ప్రతులు : 1000

మూల్యం : **రూ. 200/-**

ప్రాప్తిస్థానమ్ :

**సంస్కృతభాషా ప్రచార సమితి,**

(జి. పుల్లారెడ్డి ఛారిటీస్ ట్రస్టు అనుబంధ సంస్థ)

5-4-743/సి, (2వ అంతస్తు), హరేకృష్ణ దేవాలయం ప్రక్కన,

నాంపల్లి స్టేషన్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్ - 500 001.

ఫోను నం : 24615481

డిటిపి : **సమంత గ్రాఫిక్స్**

ఎస్.ఆర్.టి. 8, జవహర్‌నగర్,

హైదరాబాద్ - 500 020.

సెల్ : 9440631462

ముద్రణ : **సంహిత గ్రాఫిక్స్**

అమీర్‌పేట, హైదరాబాద్ - 500 016.

ఫోన్ : 040-23731620/23741620

# ఈశ్వరసంకల్పం

కొన్ని పనులు చెయ్యాలని మనకి సంకల్పమే ఉండదు. అసలు వాటిని గురించి ఎప్పుడూ అలోచనే రాదు.

కాని, ఏ పనైనా జరగాలన్నా, జరగకూడదన్నా మానవుడికి సంకల్పం ఉంటే సరిపోదు. పరమేశ్వరుడికి కూడా ఉండాలి. నిజానికి పరమేశ్వరుడికే సంకల్పం ఉండాలి. మానవుడు ఆ పరమేశ్వరసంకల్పితాన్ని అవశుడై చేసి తీరుతాడు.

ఈ గ్రంథం విషయంలో అదే జరిగింది.

శ్రీ ఈశ్వర సీతారామధన్వంతరిగారిది శ్రీకాకుళం. వారు ప్రసిద్ధులైన వైద్యులు. సంస్కృతభాషాభిమాని. వయస్సులో నాకంటే రెండు సంవత్సరాలు చిన్న అయినా ఎన్నో విషయాలలో నాకంటే మిన్న. వారు సుమారు రెండు సంవత్సరాలుగా, "మీరొక గ్రంథం రచించి, నా ఖర్చుతో దానిని ముద్రిస్తే ఆనందిస్తాను." అంటున్నారు.

అయితే ప్రస్తుతం నా వయస్సు దృష్ట్యా నా కది సాధ్యం కాదని చెప్తూ వచ్చాను.

వారొకసారి ఫోన్ చేసినప్పుడు నేను గతంలో వ్రాసిన కొన్ని వ్యాసాలను ఒక గ్రంథంగా ప్రచురిస్తే ఎందరో కొందరికి ప్రయోజనకరంగా ఉంటుందని ప్రతిపాదించారు.

నాకూ ఆ ఆలోచన బాగుం దనిపించింది. ఆ విధంగా ఈ గ్రంథం రూపు దిద్దుకుంది.

శ్రీ పుల్లారెడ్డిగారు స్థాపించిన సంస్కృతభాషాప్రచారసమితి 30 సంవత్సరాలకు పైబడి సంస్కృతవాఙ్మయాన్ని అందరికీ అందుబాటులోకి తేవడానికి చాలా కృషి చేస్తోంది. సమితి ద్వారా ప్రచురిస్తే ఈ గ్రంథం చాలామందికి అందుబాటులోకి వస్తుందని నేను సూచించాను. శ్రీ ధన్వంతరిగారు వెంటనే ఆమోదించారు.

సంస్కృత – ఆంగ్ల – ఆంధ్రభాషలలో గతంలో నేను అనేక సందర్భాలలో వ్రాసిన 54 వ్యాసాల సంకలనమే ఈ గ్రంథం.

నిర్దుష్టంగా అతిశీఘ్రకాలంలో అక్షరసంయోజనం చేసి ఈ గ్రంథాన్ని ముద్రణకు సిద్ధం చేసిన సమంత గ్రాఫిక్స్ సంచాలక సోదరులకూ, ప్రాగ్రూపాలు ఎంతో శ్రద్ధతో శోధించిన శ్రీమాన్ చలమచర్ల వేంకట శేషాచార్యులుగారికీ, ముద్రణ పర్యవేక్షించిన ఉప్పులూరి కామేశ్వరరావుగారికీ నా కృతజ్ఞతాభినందనలు.

హైదరాబాద్, **పుల్లెల శ్రీరామచంద్రుడు**

10–06–2015

# గురుచరణస్మరణమ్

## మహామహోపాధ్యాయ పద్మశ్రీ

## శ్రీరామచంద్రగురునవరత్నమాలా

1. శ్రీమంతం, విజితేంద్రియం, పరశివశ్రీపాదపద్మద్వయీ
ధామాంతఃకరణం, త్రయీమయమహఃప్రస్ఫారితేజోనిధిమ్ ।
అద్వైతార్థసుధాపయోధిమథనప్రస్ఫీతమంథాచల
ధీమంతం, గురుమానతోఽస్మి సతతం శ్రీరామచంద్రం బుధమ్ ॥

2. శ్రీచక్రవర్తిత్వమగాః పరేశీ
సారూప్యభావా చ్ఛివతా మయాసీః ।
యది స్మరామ్యార్తిహరం గురుం త్వాం
మహీయతే శ్రీరపి చక్రసంస్థా ॥

3. నాహం విజానే తవ జాతు తత్త్వం
శ్రీశారదా యద్యపరా శివేతి ।
కా వా భవత్వన్యతరా న చింతా
ప్రణమ్యపాదోఽస్యభయాత్మకత్వాత్ ॥

4. అన్యోఽస్తి బంధస్స్తుతిమాత్రచిత్రం
యత్సేవ్యతేఽ స్మద్ధృదయం తవాద్య ।
అంతేవసచ్ఛ్రేష్ఠతయాపి యుష్మత్
పుత్రోఽస్మి యస్మిన్ లలితా ప్రమాణమ్ ॥

5. సంసారబంధైర్వ్యథితోఽస్మి వేదితుం
న పారయామ్యౌపనిషద్వచస్తే ।
ఇత్థం వదంతం సదయైకదృష్ట్యా
సమాశ్వసీ "స్తేఽస్తి పురశ్శివేతి" ॥

6. ఏకాంతతస్సమవధార్య మదార్తివాచం
ప్రస్థానయానమను యాహి సుఖం మయేతి ।
హార్దేన వత్సల రసార్ద్ర కటాక్షపాతైః
యోఽన్వగ్రహీత్త మనఘం గురుమాశ్రయామి ॥

7. జన్మజ్వరోపశమనాయ మయార్థితస్త్వం
దృష్ట్వా వపుర్జ్వలిత మార్తిలతాలవిత్ర ।
దత్వామృతం చ కృతవాన్ కృపయా చికిత్సాం
తత్త్వాం భవజ్వరభిషగ్వర మాశ్రయేఽహమ్ ॥

8. శక్తిశ్శంభురితి ద్విధా నిగదితం యచ్ఛేషశేష్యాత్మకం
వాగర్థాకృతిగం, పురాణమిథునం, బిందుత్రికోణాలయమ్ ।
హంసీహంసయుగం, విమర్శ ఇతియద్యచ్చ ప్రకాశః పరః
ఏకాకారిత మద్వయం తవ మహస్యాలోకయేఽహం గురో!

9. శ్రీరామచంద్రగుర్వంఘ్రిజలజే శరణం మమ ।
యయోశ్చరంతి మధ్వర్థం శిష్యమానసబంభరాః ॥

ఇత్యంతేవాసీ

**డా॥ ఈశ్వర సీతారామధన్వంతరిః**

# గురుదక్షిణ

**1. యేషాం రసజ్ఞారంగాంతః వాగ్దేవీ నర్తకీయతే ।**
**దేవభాషాగురూనీడే రామచంద్రమహోదయాన్ ॥**

**2. అంతర్వాణివరేణ్యాంస్తాన్ బహుభాషావిశారదాన్ ।**
**వందే వేదాంతినాసీరాన్ సాత్త్వికాన్ నిరహంకృతీన్ ॥**

**3. శ్రీశ్రియానందనాథాఖ్యం గురుమస్మత్పితామహమ్ ।**
**సత్యనారాయణం నౌమి శ్రీవిద్యాబ్ధదివాకరమ్ ॥**

**4. సూర్యనారాయణం తాతం సదుపాధిప్రదాయకమ్ ।**
**సావిత్రీం జనయిత్రీం చ త్రిసంధ్యం ప్రణమామ్యహమ్ ॥**

**5. పత్నీం కామేశ్వరీం మన్యే స్వర్గిణీం తామగర్వీణీమ్ ।**
**లలితాలాలితాం శాంతాం త్రిశతీపఠనోత్సుకామ్ ॥**

నాకు చిన్ననాటిగోలె సంస్కృతాంధ్ర ఆంగ్లములపై హద్దు మీరిన నెనరు. ఈ మూటిలో సంస్కృతం అన్నచో మిక్కిలి చొక్కు. దానికి కారణము హైస్కూలులో ఆరవ తరగతినుండి ఎస్ఎస్ఎల్సి వరకు సంస్కృతం రెండవ భాష. మద్రాసులో 1945 మొదలు 1951 వరకు వైద్యవిద్యాభ్యాసము. బడిలో శ్రీకాకుళం పురపాలకపాఠశాలలో తొలి మూడు తరగతులలో నాకు సంస్కృతం నేర్పినవారు మా తాతగారు బ్రహ్మశ్రీ ఈశ్వర సత్యనారాయణశర్మగారు. తరువాత బ్రహ్మశ్రీ సామవేదం సూర్యనారాయణ శాస్త్రి గారు. మద్రాసు చదువుతో సంధ్యావందనముతో పాటు సంస్కృతము చెట్టెక్కినది. ఇంగ్లీషుపై మోజు మోసులెత్తి దాని ఆరాధన, వైద్యవృత్తిలో కాలిడిన 5 లేదా 6 సం॥లు వరకు ఆ వెట్టి వదలలేదు. నా తొలి గురువైన శర్మగారు, మా తాతగారు, నాలో చావని సంస్కృత జిజ్ఞాస చూసి మరల **శబ్దమంజరి** మొదలు కాళిదాస **రఘువంశము** వరకు వారికి ముదిమి పైబడినను, వారికీ నాకు చిక్కిన కాలములో పాఠము చెప్పి శ్రమ పడిరి. భాషతో పాటు ఆధ్యాత్మికవిషయపరిచయము చేసిరి. సంగీతము, శ్రీవిద్యోపాస్తి, సంస్కృతాంధ్రహిందీభాషావైశారద్యం, ఆయుర్వేదవైద్యశాస్త్రము వీరి స్థిరాస్తి. ఇక చరాస్తి వేవురు శిష్యులే. వారిలో సుమారు తొమ్మండ్రులకు బస, భోజనం మా ఇంట వారే కల్పించినారు.

బడిలో సంస్కృతం, ఒడిలో వైద్యం నాకు నేర్పిన తొలి ఒజ్జమిన్న, వెజ్జుమిన్న ఆయనే. ఆంధ్రలో శ్రీవిద్యాప్రచారమునకు ఒడిగట్టి అనువాద–స్వతంత్ర గ్రంథములు సుమారు 40 సంఖ్యలో వచనములోను పద్యమూలకములుగాను వ్రాసిరి. పలువురు అంతేవాసులకు వారి అధికారమునుబట్టి మంత్రోపదేష్టలై విద్దెలోని మర్మములను

తెలుగులకు అందించిన ఉత్తమదేశికులు. ఇది తాతలు నేతులు తాగిరనుటకు మాత్రము నాకు ఉపయోగము. శ్రీవిద్య వేదసమ్మతము సమ్మితము అనునది సత్యము. జగత్జీవ బ్రహ్మములు మూటికి శాంకరాద్వైతసిద్ధాంతములో ఎట్టి ఐక్యమో శ్రీవిద్యలోనూ అంతే. స్థూలోపాసనలో బ్రహ్మమును మాతృమూర్తిగా భావించి ఆరాధించుటే ఇందలి భేదము. రెంటికి మోక్షమే ఫలము. అందులకే శ్రీ శంకరభగవత్పాదులు అద్వైతసిద్ధాంత ప్రతిపాదక ములైన **బ్రహ్మసూత్రములకు భగవద్గీతకు దశోపనిషత్తులకు** అద్వైతప్రమాణితమగు భాష్యములు రచించిరి. ఇదిగాక గద్యపద్యాత్మకముగా సుమారు 150 గ్రంథములు రచించిరి. శ్రీవిద్యార్థప్రతిపాదకమైన **"సౌందర్యలహరి"** రచించిరి. వారి కవితానైపుణికి, ఇది సాక్షికమైనది. **లలితాత్రిశతికి** వెలలేని భాష్యము, పురోణి వ్రాసిరి. ఇక దేవీస్తోత్ర సంఖ్య లెక్కకు మీరినది. వారు స్థాపించిన నాలుగు మఠములలో త్రిసంధ్యలందు దేవ్యు పాసనాప్రధానమైన అర్చావిధానమే ఈ నాటికిని జరుగుచున్నది.

జీవికయగు వైద్యములో పడి నా సంస్కృతజ్ఞానము సన్నబడి పితామహుల ఆశ, నా ఆశ నీరుగారిపోయినవి. అర్ధశతాబ్ది దాటిన వయసులో నా దోషము గుర్తించితిని. తండ్రికంటె మిన్నలగు మా తాతగారు 95 పంటలు జీవించి శ్రీమాత్రంకము చేరిరి. నా విద్యాతృష్ణ ఎవరు తీర్చగలరు? ఆధ్యాత్మికసాహిత్యరంగములలో నన్నుద్ధరింపగల జీవద్గురుమూర్తి నేనెరిగినంత వట్టు దొరకలేదు. దీనికై బహుకుటుంబినగు నేను వైద్యవృత్తికి సలాము కొట్టలేకుంటిని. అట్టి తరిలో సాహిత్యాధ్యాత్మికరంగములలో నహిప్రతి యగు గురుమూర్తిని చూపినది శ్రీలలితయే. మరి ఆమె "గురుమూర్తి" నామధారిణి కదా! ఆ గురుపాదులే మహామహోపాధ్యాయ, సర్వతంత్రస్వతంత్రబిరుదాంకితు లగు డాక్టర్ బ్రహ్మశ్రీ పుల్లెల శ్రీరామచంద్రుడుగారు.

ఉస్మానియా యూనివర్శిటీలో వీరు సంస్కృతశాఖాధ్యక్షులుగా ఉద్యోగించి ఆనాటికి పదవీ విరమణ చేసియుండిరి. వీరు ఉర్వీసరస్వతులు. ఆంగ్ల, సంస్కృతాంధ్ర, హిందీ భాషలలో పారదృశ్వులు. దేవభాషావిషయములో బృహస్పతులు. వారి రచనలు 150కి పైబడినవి. బహుసత్త్వమూర్తులు. శిష్యవత్సలురు. గొప్ప వైయాకరణులు. తార్కిక ప్రవేశకులు. ప్రాక్పశ్చిమవేదాంతవిద్యాశేవధులు. పాశ్చాత్యవేదాంతసిద్ధాంత వాదములు, విశ్లేషణాత్మకముగ సంస్కృతభాషలో రచించిన ఏకైకపండితులు. నేను వైద్యవృత్తి విరమించి, విధురుడనై ముప్పది ఏండ్లైనది. ఈనాటి నా ప్రాయము ఎనుబది ఆరు సంవత్సరములు. వారికి 88 సంవత్సరములు. వారు రచించిన అలంకారగ్రంథము ఒకటి, ముప్పది సంవత్సరముల క్రిందట నా చేతిలో పడినది. నా అధికారము కురుచైననూ దాని వివృతి నన్నాకట్టుకున్నది. వీరే నీ గురుమూర్తులని అంతర్వాణి ప్రబోధించినది. ఇది ముప్పది సంవత్సరముల క్రిందటిమాట.

వారికి నా సంస్కృతపు పిచ్చి వినిచితిని. అయ్యా! మీ సంస్కృతభాషాపిపాస నాకర్థమైనది. మీరు చాలా దవ్వులో ఉన్నారు. కొంత భాషాపరిచయమున్నది గాన గ్రంథములు చదువుచూ భాషాసందేహములు నావలన తీర్చుకొనుడు. కాలమెంత పట్టిననూ, సమయ మేదైననూ మీకు యథాశక్తి బోధ చేతునని మాటనిచ్చిరి. ఒకరితో నొకరు ఫోనులో వాగ్వ్యవహారము తప్ప ప్రత్యక్షపరిచయము లేదు. రెండు సంవత్సరముల క్రిందట, వయసు మీరినను విమానములో హైదరాబాదు వెళ్ళి, ఆ అమృతమూర్తిని దర్శించుకున్నాను. వారు వ్రాసిన గ్రంథ మేదైనను నాకు పంపెడివారు. వారి గ్రంథము నేదైనా స్వతంత్రముగా అచ్చునబెట్టి గురుఋణము తీర్చుకొన ఇచ్ఛ అంకురించినది. నా ప్రార్థనకు అనుగ్రహ రూపమైనదే మీ చేత నున్న గ్రంథము. నా కోరిక పండినది. మనసు నిండినది.

ఇక నా సాహిత్యాధ్యాత్మికక్షేత్రమునకు బీజావాపము చేసిన తొలి యొజ్జ మా పితామహులు బ్రహ్మశ్రీ సత్యనారాయణశర్మ గారే. పితామహులైనను నన్ను పుత్రనిర్వి శేషముగా సాకి నన్నొక మనిషిని చేసినారు. నన్ను పెంచి లౌకికవిద్యాబుద్ధులు కఱపినది నా పితృపాదులు ఆయుర్వేదాచార్య బ్రహ్మశ్రీ ఈశ్వర వెంకటసూర్యనారాయణశర్మ గారు. సమష్టికుటుంబ జీవనమునకు మా సోదరు లందరకు అదను కల్పించిన సాధ్వి నా తల్లి సావిత్రమ్మగారు.

నా సాహిత్యకృషికి, సమష్టికుటుంబవ్యవస్థకు వెన్నుగ నుండిన నిగర్విణి, లలితోపాసన దీక్షిత యగు నా యర్ధాంగి గుణశేష (కీర్తిశేష) శ్రీమతి కామేశ్వరమ్మగారు. వీరందరికీ నా కైమోడ్పులు. పితామహులు, జననీ-జనకులు, నా భార్య, గురువుల సంస్మరణ ప్రయోజకముగా నిత్యస్మారికగాను, ఈ గ్రంథము లోకప్రయోకముగాను ఉండగలదని నా ముదుసలి కోరిక. ఆశయమును అంతె.

నా ప్రార్థన కనురూపముగ దీనిని రచించిన బ్రహ్మశ్రీ డాక్టరు పుల్లెల శ్రీరామచంద్రుడు గారికి నిత్యాధమర్ణుడను. సమవయస్కుడ నైనను వయస్యభావముతోను, శిష్యభావముతోను వారి జ్ఞానమును పంచి ఇచ్చి నన్నుద్ధరించిన ఉదారగురుపుంగవులకు నేనేమీయగలను? సర్వాంగప్రణామములు తప్ప. అట్టివారికి ఆశీఃపాత్ర మగుట నా పురాకృతపుణ్యపుంజమే.

ఇట్లు

తేది : 14-03-2015

మీ అడియరి

**డా॥ ఈశ్వర సీతారామధన్వంతరి**

ఎల్.ఐ.ఎమ్. (మద్రాసు)

**"మహతి" సాహితీ సాంస్కృతికసేవాసంస్థ**

అరసవిల్లి పోస్టు, శ్రీకాకుళం 532 401

# ప్రాస్తావికము

నీలకంఠదీక్షితుడు సాహిత్యపక్షపాతి. తన **శివలీలార్ణవకావ్యం** ప్రస్తావనలో సంగీత సాహిత్యాలకున్న తారతమ్యాన్ని (ఆయనదృష్టిలో హస్తిమశకాంతరాన్ని) ఆయన ప్రస్తావిస్తూ కావ్యాలు రచించటానికీ, కావ్యవిమర్శ చేయటానికీ యోగ్యత కలవారు చాలా అరుదు అంటాడు –

**'గాయన్తి వీణా అపి వేణవోఽపి**
**జానన్తి బాలాః పశవోఽపి చేదమ్,**
**కావ్యాని కర్తుం చ పరీక్షితుం చ**
**ద్విత్రా భవేయుః న తు వా భవేయుః.'**

అటువంటి అరుదైన వ్యక్తులలోనే అరుదైన విశిష్టవ్యక్తులు 'మహామహోపాధ్యాయ', 'పద్మశ్రీ పురస్కృత', 'ఆచార్య' పుల్లెల శ్రీరామచంద్రుడు గారు.

శ్రీరామచంద్రుడుగారు మొదట తండ్రిగారివద్దా, ఆపైన సుప్రసిద్ధ పండితుల వద్దా సంస్కృతవిద్యాధ్యయనం చేశారు. కావ్య, వ్యాకరణాధ్యయనం తర్వాత మద్రాసు సంస్కృత కళాశాలలో ప్రముఖ పండితుల సన్నిధిలో వేదాంతశాస్త్రం అభ్యసించారు. వివిధ కళాశాలల్లో సంస్కృతభాషాబోధన చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సంస్కృతవిభాగానికి అధ్యక్షులుగా, సంస్కృత అకాడమీ సంచాలకులుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. పదవిని వీడినా, సురభారతీసమితి కార్యదర్శిగా, సంస్కృతభాషాప్రచారసమితి కులపతిగా నిరంతరం సంస్కృతభాషా ప్రచారం కొనసాగించారు. 88 ఏళ్ల వర్ధమానవయస్సులోనూ, వారిని విశ్రాంతాచార్యులుగా భావించలేము. దాదాపు 180 గ్రంథాలు – అవి స్వతంత్రాలు కానీ, అనువాదాలు కానీ, విమర్శలు కానీ, ప్రస్తావనలు కానీ, పరిశోధనపత్రాలు కానీ – అవిశ్రాంతంగా రచిస్తూ ఉండటమే కాక పలువురు పండితులకు, జిజ్ఞాసువులకు, విశిష్టవ్యక్తులకు దూరవాణి (ఫోను) ద్వారా కూడా నేటికీ విద్యాదానం చేస్తున్నవారు.

వారిది మొదటినుండీ మితభాషే. మృదుభాషే. ఆ మితభాషణంలోనే సున్నితమైన హాస్యానికీ కొదువలేదు. భాషే కాదు. మనసూ మృదులమే. అయినా కర్తవ్య నిర్వహణలో కఠోరనిర్ణయాలకూ వెనుకాడనిది. స్వయంస్వీకృతనియమాలకు నిబద్ధమైన నిరాడంబర జీవనం. వెల్లడి కాని 'ఔరా!' అనిపించుకొనదగ్గ ఔదార్యం. ఆరు నూరైనా మాటకు కట్టుబడే మనస్తత్త్వం. **'వజ్రాదపి కఠోరాణి మృదూని కుసుమాదని, లోకాత్తరాణాం చేతాంసి'** అనే భవభూతి సూక్తిని తలపించే వారి స్వభావం ఎవరికి మార్గదర్శకం కాదు?

నైషధకర్త చెప్పినట్లు శ్రీ పుల్లెలవారు కూడా తమ అధీతి – బోధ – ఆచరణ – ప్రచారాలతో విద్యలకు చతుర్దశత్వం పరికల్పించినవారే అంటే అందులో అతిశయోక్తి

ఏమాత్రం లేదు. మరొక్క విశేషం కూడా ఇక్కడ అప్రస్తుతం కాదు. అదే జిజ్ఞాసుశిష్యజగతికి వారి సౌలభ్యం.

సాక్షాత్సంబంధంతో గురువుల మనసు దోచుకున్న శిష్య్య లున్నారు. శిష్యచిత్తాప హారులైన గురువులూ కనిపిస్తారు. అయితే దూరవాణి ద్వారా కూడా గురుశిష్యసంబంధం ఏర్పడి, చిరకాలం పదిలంగా ఉండటం శ్రీపుల్లెలవారికీ, వారి ఏకలవ్యశిష్యులకే చెల్లింది. కొందరు ప్రముఖులు వివిధ విభాగాల్లో అత్యున్నతస్థానాలు అలంకరించినవారై కూడా, పలు సందర్భాల్లో తాము శ్రీపుల్లెలవారినుంచి అనేకవిషయాలు ఫోను ద్వారా తెలిసికొన్నా మని, సందేహాలు తీర్చుకొన్నామనీ సభాముఖంగా వారియెడ గురుభావన ప్రకటిస్తే, ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తిగారు ఒక గ్రంథం ప్రస్తావనలో, శ్రీ పుల్లెలవారితో తరచుగా ఫోన్లో మాట్లాడి తామెంతగా ప్రభావితులైనదీ నిస్సంకోచంగా తెలియజేశారు. ఈ కోవకే చెందినవారు జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో వైద్యవృత్తికి అంకితులై, జనప్రసిద్ధులై, ఇంచుమించు పుల్లెలవారికి సమవయస్కులైన డా. ఈశ్వర సీతారామ ధన్వంతరిగారు.

డా. ధన్వంతరిగారు వృత్తిచే వైద్యులైనా ప్రవృత్తిచే సంస్కృతప్రియులు. ఆకాశవాణి ద్వారా సంస్కృతంలో పలు ప్రసంగాలు చేసినవారు. కవిత్వంలో మంచి ప్రవేశం కలవారు. సంస్కృతభాషలో అనర్గళంగా మాట్లాడగలరు. తమకీ శక్తి సామర్థ్యాలన్నీ దశాబ్దాలుగా శ్రీరామచంద్రుడుగారితో ఫోను ద్వారా జరిగిన సంభాషణలకు ఫలమని వారు వినమ్రంగా ప్రకటిస్తారు. ఆచార్యులవారి పలు గ్రంథాలు చదివి పరవశించినవారు. వారు ఇతః పూర్వమే **'పుల్లెలవారి ప్రస్తావనలు'** గ్రంథప్రచురణకు ప్రేరకులై, ముద్రణవ్యయంలో తమ వంతుగా రూ. 25,000/-లు సమితికి అందించినవారు. వారిప్పుడు ఈ గ్రంథానికి కూడా ప్రేరకు లవటం మాత్రమే కాక, గ్రంథముద్రణ వ్యయాన్ని తామే భరిస్తూ, దాదాపు లక్ష రూపాయలు సమర్పించటానికి వెనుకాడనివారు. వారిని వదాన్యశేఖరు లనాలో, సంస్కృతభారతీసమారాధకు లనాలో తెలియదు కాని, స్వయమంగీకృత శిష్యతాప్రకాశన చణులూ, గురుదక్షిణ కాని 'గురు' దక్షిణను సమకూర్చినవారూ అనటం సమంజస మనిపిస్తుంది. వారు ఈ విధంగా వదాన్యశిష్యవీరులుగా కూడా చరితార్థులు అవుతున్నారు.

ఈ గ్రంథం ముద్రింపచేసి, సమితికి సమర్పించటం ద్వారా వారు సంస్కృతభాషా ప్రచారసమితిపై తమ ఆదరాభిమానాలను మరోమారు ప్రకటించారు. సమితి పక్షాన డా. ఈశ్వర సీతారామధన్వంతరి గారికి హార్దికకృతజ్ఞతాంజలులు.

ది. 17.3.2015

**చలమచర్ల వేంకట శేషాచార్యులు**

కార్యదర్శి

# విషయసూచిక

## SANSKRIT ESSAYS


| | | |
|---|---|---|
| 1. | वेदाङ्गानि | 1 |
| 2. | मिथ्यात्ववादः | 12 |
| 3. | महद्दीर्घाधिकरणमुद्दिश्य किञ्चत् | 21 |
| 4. | श्रीमद्रामायणस्य दाक्षिणात्यपौरस्त्यपाठयोः तुलना | 25 |
| 5. | सिद्धान्तकौमुदीस्थं सन्धिप्रकरणविभागमधिकृत्य किञ्चित् | 39 |
| 6. | रसादिध्वनेः असंलक्ष्यक्रमता-विचारः | 42 |
| 7. | दण्डिवामनयोर्द्वे वचने अधिकृत्य किञ्चित् | 48 |
| 8. | पण्डितराजजगन्नाथाभिमतः रससिद्धान्तः | 50 |
| 9. | संस्कृत भाषा और साहित्य तथा भावात्मक एकता | 61 |


## ENGLISH ESSAYS


| | | |
|---|---|---|
| 1. | "The Vedic Literature and Social Welfare" Key - note Address | 66 |
| 2. | Sri Sankaracharya and Purvamimamsa | 73 |
| 3. | Adhyatmaramayana | 82 |
| 4. | Kumarila Bhatta on the Prayojana Of Vyakarana | 88 |
| 5. | Bhoja's Grammatical Work - Sarasvatikanthabharana A general perspective (With special reference to stripratyayas) | 101 |
| 6. | A Critical Examination of some views of Panditaraja | 120 |
| 7. | Kalidasa as viewed by Kuntaka | 135 |
| 8. | The Definitions of Kavya acceptable to Bhamaha and Dandin | 148 |
| 9. | References to Rajasekhara and his works in Sanskrit Literature | 152 |
| 10. | The Name of the Sanskrit Poetics | 168 |
| 11. | The concept of Prakriti Rasa - Bhavabhuti’s Position | 175 |
| 12. | Jagannatha's Contribution to Rasa-theory | 179 |
| 13. | 'Subhasita' as one of the earlier names of Kavya | 186 |
| 14. | The Laghu Kavyas of Nilakantha Dikshita | 191 |
| 15. | Rajatarangini of Kalhana | 200 |
| 16. | Hinduism and Ayurveda | 207 |
| 17. | Rabindranath Tagore - The Poet Philosopher | 222 |

18. National Seminar on Bhasa - Inaugural Address 236
19. The Influence of Sanskrit on Telugu Language 242
20. The Principles of Taxation in Ancient India 257
21. Hinduism 266
22. Max Mueller and Comparative Religion 283
23. A Note on Varna 288

## TELUGU ESSAYS

1. సుందరకాండ సౌందర్యం 291
2. వాల్మీకి భాష – కవిత్వము 305
3. శ్రీమద్రామాయణము – దాని సందేశము 319
4. యుధిష్ఠిరుడు యమాంశసంభూతుడు కాదు; ధర్మాంశసంభూతుడు 328
5. నన్నయపై ప్రాచీనాలంకారికుల ప్రభావము 338
6. సంస్కృతాంధ్రభాగవతాల తులనాత్మకపరిశీలన 347
7. వ్యాసుని రచనలు–అష్టాదశ మహాపురాణములు 358
8. వేదాలు–మహోత్తమసంస్కృతి 401
9. సాయణాచార్యులు–వేదభాష్యములు 405
10. శ్రీ శంకర భగవత్పాదుల వేదాన్తప్రకరణ గ్రంథాలు 412
11. ఓంకారము 452
12. శాక్తతంత్రము 457
13. గురువు–బోధన–సాధన 464
14. గురుశిష్య సంబంధము 475
15. ఉపమాలంకారము–ఉత్పత్తివికాసములు 489
16. భారతీయరూపకసంప్రదాయము 503
17. వాంఛానాథుని రూక్షాధిక్షేపము 508
18. ప్రాచీనభరతఖండము–దాని ఎల్లలు 520
19. మహావీరుని దివ్యబోధలు 525
20. శిలాశాసనాలలో కావ్యచ్ఛాయలు 530
21. అందరి సొత్తు–సంస్కృతం 536
22. ప్రాచీనభారతీయవిద్యావిధానం 544
23. సంస్కృతభాషకు సేవ చేసిన మహమ్మదీయులు 555

# वेदाङ्गानि

अथ मानवस्योन्नत्यवनत्योः हेतुभूते कार्याकार्ये अनुशासत् वेद एव प्रथमं शास्त्रम्; अन्येषां शास्त्रता तु तेषां वेदसंबन्धायत्तैवेति सुनिश्चितोऽयमास्तिकानामाशयः । वेदस्यास्य शास्त्रतां सार्थकीकर्तुं सुपरिनिष्ठितं वेदार्थज्ञानं नितरामावश्यकम् । अपरिज्ञातार्थो वेदः कथं वानुशिष्यात् धर्माधर्मौ? अत एव ''स्वाध्यायोऽध्येतव्यः'' इति श्रुत्या विहितस्य वेदाध्ययनस्य किं स्वर्गादिकं किञ्चिददृष्टं फलम् उत अन्यद्वा किंचिद्दृष्टमिति संशये ''लभ्यमाने फले दृष्टे नादृष्टपरिकल्पना'' इति न्यायेन अध्ययनविधिना न स्वर्गाद्यर्थमध्ययनं विधीयते; किं त्वर्थज्ञानोद्देशेनैवाध्ययनं विधीयते इति निर्णीतं संप्रदायविद्भिः । प्रसिद्धा एव हि वेदार्थस्य ज्ञानं प्रशंसन्त्यः, निन्दन्त्यश्चाज्ञानं बह्व्यो ऋचः निरुक्तादिषूदाहृताः -

**''स्थाणुरयं भारहारः किलाभूदधीत्य वेदं न विजानाति योऽर्थम् ।**
**योऽर्थज्ञ इत्सकलं भद्रमश्नुते नाकमेति ज्ञानविधूतपाप्मा ॥''**
**''यद्गृहीतमविज्ञातं निगदेनैव शब्द्यते ।**
**अनग्नाविव शुष्कैधो न तज्ज्वलति कर्हिचित्॥''** (निरु. ९.६.९४)
**''अधेन्वा चरति माययैष वाचं शुश्रुवान् अफलामपुष्पाम्॥''** (निरु.९.६.९६)

इत्याद्याः । युक्तमेव किलेदम् - यतः लोकेऽपि धातुपाठादिसहिताम् अखिलामप्यष्टाध्यायीं जिह्वाग्रे धारयन् तदर्थानभिज्ञश्च पुमान् न खलु कमपि प्रयोगं साधयितुमीष्टे नापि वार्हति वैयाकरणाभिधामधिगन्तुम् । अतश्च निश्चितप्रायमेवेदं यदर्थज्ञानविहीना केवलवेदाक्षरावगतिः केवलं महते भारायैवेति ।

''आम्नायस्य क्रियार्थत्वात्'' केवलशब्दग्रहणमिव अर्थमात्रज्ञानमपि निष्फलमेव यदि वेदबोधितानि कर्माणि नानुष्ठीयन्ते वेदमन्त्रोच्चारणपूर्वकम् । कर्मविधानज्ञानमात्रेणैव कर्माचरणफलस्य प्राप्तिं बोधयतां ''तरति तरति ब्रह्महत्यां योऽश्वमेधेन यजते, य उ चैनमेतं वेद'' इत्यादीनां वाक्यानाम् अर्थवादतैवेष्टव्या, अन्या वा गतिः कल्पनीया; विधानज्ञानमात्रेणैव फलप्राप्तौ महता श्रमेण साध्ये कर्मणाम् आचरणे कस्याप्यप्रवृत्तेः । अत एव विधानज्ञानमात्रेण वाचिकायाः मानसिक्या एव वा ब्रह्महत्यायाः तरणं भवेत्, न तु कायिकाया इति प्रत्यपादि ऋग्यजुर्वेदभाष्ययोः श्रीमद्भिः सायणाचार्यैः - ''ब्रह्महत्याया अपि

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Pullelavari+Vyasa+Manjari**

* * *